PRGI Reg No. TGTEL/25/A0555
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | సంపుటి : 01 | సంచిక :191 | పేజీలు : 8 | వెల రూ.5 | శనివారం 01.08.2026

ఎడిటర్ : చెరుకు ఉపేందర్
Published From Rangareddy
Circulated by All Districts of Telangana and Andhra Pradesh







# గోదావరి.. ఉరకలు

## భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

- 43 అడుగులకు చేరిన గోదావరి నీటిమట్టం
- ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు.. ప్రాణహిత, ఇంద్రావతి వరదలు
- ఉప్పొంగి ప్రవహిస్తున్న ఉపనదులు
- మేడిగడ్డ వద్ద మరింత పెరగనున్న వరద ప్రవాహం
- తీర ప్రాంతవాసులను అప్రమత్తం చేసిన అధికారులు

భద్రాచలం, ప్రభాత సూర్యుడు

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో భద్రాచలం వద్ద గోదావరి వరద ఉధృతి క్రమంగా పెరుగుతోంది. శుక్రవారం ఉదయం 10:14 గంటల సమయానికి గోదావరి నీటిమట్టం 43 అడుగులకు చేరడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. విదర్భ, ఛత్తీస్‌గఢ్, ఉత్తర తెలంగాణ ప్రాంతాల్లో మూడు రోజులుగా కురిసిన వర్షాలతో ఉపనదులైన ఇంద్రావతి, ప్రాణహిత ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ముఖ్యంగా ఇంద్రావతి నుంచి రికార్డు స్థాయిలో దాదాపు 10 లక్షల క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుండటంతో గోదావరి ప్రవాహం తీవ్రరూపం దాల్చింది. రాబోయే 24నుంచి 36 గంటల్లో మేడిగడ్డ, భద్రాచలం వద్ద గోదావరి నది ప్రవాహం 12 నుంచి 17 లక్షల క్యూసెక్కులకు పెరిగే అవకాశం ఉందని వరద ముందస్తు అంచనాలు పేర్కొంటున్నాయి. ఎస్ఆర్ఎస్పీ, ఎల్లంపల్లి, సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ ప్రాజెక్టులతో పాటు భద్రాచలం వద్ద నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉంది.

### కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు : సబ్ కలెక్టర్ ఆదేశాలు

వరద తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో భద్రాచలం సబ్ కలెక్టర్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. 'గోదావరి ఫ్లడ్ మాన్యువల్' ప్రకారం వరద నివారణ విధులు నిర్వర్తించే అధికారులందరూ తక్షణమే అప్రమత్తమై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు, సబ్ కంట్రోల్ రూమ్‌లను అందుబాటులోకి తెచ్చారు. గోదావరి తీర ప్రాంత ప్రజలు, ముంపు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

### గోదావరి ఘాట్ వద్ద కొరవడిన భద్రత.. భక్తుల ఆందోళన..

ఒకవైపు గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుంది, మరోవైపు స్నాన ఘట్టాల వద్ద భద్రతా లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. నిన్న రాత్రి నుంచి ఇప్పటివరకు నది నీటిమట్టం ఏకంగా 14 అడుగుల పెరిగింది. పవిత్ర స్నానాల కోసం సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ప్రమాదాన్ని గ్రహించకుండా ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరిలో దిగుతున్నారు. అయితే.. ఘాట్ వద్ద ప్రమాద సూచిక బోర్డులు ఎక్కడా కనిపించకపోవడం, భక్తులను హెచ్చరించాల్సిన గ్రామపంచాయతీ, రెవెన్యూ లేదా పోలీస్ సిబ్బంది ఆచూకీ లేకపోవడంపై స్థానికులు, భక్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. వరద ఉధృతి క్షణక్షణం పెరుగుతున్న వేళ, ఘాట్ల వద్ద తక్షణమే మైకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసి, భద్రతా సిబ్బందిని కాపలా ఉంచాలని, ప్రమాద హెచ్చరిక బోర్డులను అమర్చాలని ప్రజలు కోరుతున్నారు.




## కాళేశ్వరం వద్ద ఉగ్రరూపం

- ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి
- 8.35 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం
- ప్రమాద స్థాయి దాటిన ప్రవాహాలు
- అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరికలు

## ఆగస్టు చివరలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలకు శ్రీకారం: మంత్రి పొంగులేటి

హైదరాబాద్, జులై 31 ప్రభాత సూర్యుడు: ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలకు ఆగస్టు చివరి వారంలో శ్రీకారం చుడతామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.



క్యూర్‌లో ఇందిరమ్మ టవర్స్ టెండర్ ప్రక్రియ ప్రారంభం చేస్తామన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తొలి విడతలో 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇళ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. మరో 4 నియోజకవర్గాల్లో స్థలాల గుర్తింపు పూర్తయిందని చెప్పారు. లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఆగస్టు 10వ తేదీ తర్వాత ఈ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లేదన్నారు. ఆధార్‌తో పాటు ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంక్ పాస్‌బుక్ కూడా చెల్లుబాటు అవుతుందని వివరించారు. ఇల్లు రాకపోతే రూ.10 వేల ఈఎండీ 100 శాతం రీఫండ్ చేస్తామని స్పష్టం చేశారు. UPI లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లిస్తే అదే ఖాతాకు నగదు రీఫండ్ చేస్తామని చెప్పారు. ఒక్కో ఫ్లాట్ మార్కెట్ విలువ రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు ఉందని వివరించారు. లబ్ధిదారుల పేరుపై 20 నుంచి 22 గజాల అన్‌డివైడెడ్ షేర్ ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. ఫలక్‌నుమా ప్యాలెస్ సమీపంలోనూ ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. పేదలకు అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో గౌరవప్రదమైన నివాసం కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి తెలిపారు.

## లక్ష్యాలను నెరవేర్చకపోతే కఠిన చర్యలు తప్పవు..



హైదరాబాద్, జులై 31 ప్రభాత సూర్యుడు: ఆయిల్ పామ్ కంపెనీలతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్షా సమావేశం నిర్వహించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమావేశంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణపై కీలకంగా చర్చించారు. ఆయిల్ పామ్ కంపెనీల లక్ష్యాలు, మిల్లుల నిర్మాణ పనులు తదితర అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. కంపెనీల లక్ష్యాల సాధనపై మంత్రి ఆరా తీశారు. ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ మిల్లుల పనులపై సమీక్షించారు. మిల్లుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. రైతులకు అందుతున్న సేవలపై అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వ లక్ష్యాలను ఆయిల్ పామ్ కంపెనీలు తప్పనిసరిగా సాధించాలని స్పష్టం చేశారు. లక్ష్యాలు నెరవేర్చని కంపెనీలపై కఠిన చర్యలు తప్పవని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు.



# ప్రజల పక్షాన పని చేసే నాయకుడిపై చిల్లర రాజకీయాలు చేయొద్దు..

## బి.ఆర్.ఎస్ మండల కమిటీ దుమ్ముగూడెం



దుమ్ముగూడెం జులై 31 ప్రభాత సూర్యుడుగత అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ నిత్యం ప్రజల మధ్య ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యలపై నిత్యం ప్రభుత్వాన్ని నిలదీస్తున్నా పినపాక మాజీ ఎం ఎల్ ఏ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు మీద కుట్రలు చేస్తూ వారి రాజకీయ ప్రయాణాన్ని అడ్డుకోవాలి అని చూస్తున్న అధికార పార్టీ నాయకులు జాగర్తగా వుండాలి. అధికారం ఎవ్వరికీ శాశ్వతం కాదు. ప్రతి ఆడబిడ్డను తన సోదరిగా భావించి వారి కష్టానికి నేను అండగా ఉంటాను అని చెప్పే రేగ అన్న మీద చిల్లర రాజకీయాలు చేస్తే సహించేది లేదు.మీరు ఎంత అనగత్రొక్కలి అని అనుకుంటే అన్న అంట స్పీడుగా పైకి వస్తాడు ఇకనైనా చిల్లర రాజకీయాలు మాని ప్రజల కోసం పని చేయాలి తప్ప ఇటువంటి నీచ అబండాలు మోపడం సరికాదని దుమ్ముగూడెం మండల కమిటీ తరుపున డిమాండ్ చేస్తున్నాం

# సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.



భద్రాచలం జులై 31 ప్రభాత సూర్యుడుభద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పరిశీలించారు. ఈ సందర్భంగా విస్తా కాంప్లెక్స్, కరకట్ట డ్రైనేజీ స్లూయిస్‌లను సందర్శించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.పనులు నాణ్యతతో పాటు నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం విస్తా కాంప్లెక్స్‌లో ఉన్న షాపులను తొలగించాల్సి ఉందని అధికారులు తెలియజేయగా, అక్కడి వ్యాపారులు ఎమ్మెల్యేను కలిసి పుష్కరాల సమయంలో తమకు ప్రత్యామ్నాయంగా వ్యాపారం చేసుకునే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ స్థలం కేటాయించే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ , పంచాయతీ కార్యదర్శి సి.హెచ్. శ్రీనివాసరావు , దేవస్థానం కార్యనిర్వహణాధికారి దామోదర్ , ఇరిగేషన్ ఈఈ, పోలీసు అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ గౌడ యువజన సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా పోలగోని రాజేష్ గౌడ్



ప్రభాత సూర్యుడు -- హైదరాబాద్ తెలంగాణ గౌడ యువజన సంఘం (టీజీవైఎస్) నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా పోలగోని రాజేష్ గౌడ్‌ను రాష్ట్ర అధ్యక్షులు గట్టు నరేష్ గౌడ్ నియమించారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గట్టు నరేష్ గౌడ్ మాట్లాడుతూ, గౌడ జాతి హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సంఘ బలోపేతం కోసం రాజేష్ గౌడ్ మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. జిల్లాలో యువతను సంఘటితం చేసి, ప్రతి మండలంలో సంఘాన్ని విస్తరించే దిశగా కృషి చేయాలని సూచించారు.నూతన జిల్లా అధ్యక్షుడు పోలగోని రాజేష్ గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గౌడ సమాజ అభివృద్ధి, హక్కుల సాధన, యువత ఐక్యత కోసం అంకితభావంతో పనిచేస్తానని, నల్లగొండ జిల్లాలో సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# పుల్లూరులో భక్తి పారవశ్యంతో శ్రీ కనకదుర్గాదేవి బోనాల మహోత్సవం

### వేలాదిగా తరలివచ్చిన భక్తులు.. అమ్మవారికి ఘనంగా బోనాల సమర్పణ



ప్రభాత సూర్యుడు – సిద్దిపేట రూరల్ పుల్లూరు గ్రామంలో శ్రీ కనకదుర్గాదేవి అమ్మవారి బోనాల మహోత్సవం శుక్రవారం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.బోనాల సందర్భంగా మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు వెాసుకుని డప్పు చప్పుళ్ల, మంగళవాయిద్యాల నడుమ ఆలయానికి చేరుకుని భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించారు. అమ్మవారి నామస్మరణతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకోగా, భక్తుల రద్దీతో గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు కలగాలని, గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రతి ఇంట సుఖశాంతులు వెల్లివిరియాలని శ్రీ కనకదుర్గాదేవి అమ్మవారిని ప్రార్థించారు.అనంతరం బీఆర్ఎస్ మండల నాయకులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు, గ్రామ ప్రజలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు మంగళారపు అశోక్, ఉపాధ్యక్షుడు నక్క రాజేందర్, ప్రధాన కార్యదర్శి దేశెట్టి బాలరాజు, కార్యదర్శి ఎల్లయ్య గారి రమేష్, కోశాధికారి ఓగ్గు లచ్చయ్యతో పాటు సంఘ సభ్యులు, యువకులు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

## మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో ఈసీఐ సెక్రటరీ నవీన్‌కుమార్ సమీక్ష






మేడ్చల్ మల్కాజ్గిరి జూలై 31 ప్రభాత సూర్యుడు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్), ఫారమ్‌ల డిజిటైజేషన్, మ్యాపింగ్ ప్రక్రియల పురోగతిపై భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) సెక్రటరీ నవీన్‌కుమార్ శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో సమావేశమైన ఆయన ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో కొన్ని ప్రాంతాలు ఇతర జిల్లాలతో పోలిస్తే కొంత వెనుకబడి ఉన్నాయని పేర్కొన్న నవీన్‌కుమార్, మిగిలిన రెండు రోజుల గడువును సద్వినియోగం చేసుకుని బీఎల్ఓలతో సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫారమ్‌లు, ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని, మ్యాపింగ్ కాని ఓటర్ల వివరాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. హెల్ప్‌డెస్క్‌ల ద్వారా వచ్చే ఫిర్యాదులను కూడా వెంటనే పరిష్కరించాలన్నారు.ఓటర్లకు జారీ చేసే నోటీసులను తప్పనిసరిగా అందించి, వారి స్పందనలను సేకరించి ఈఆర్ఓలు పరిశీలించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలు ప్రభుత్వ భవనాల్లోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రైవేట్ భవనాల్లో ఉన్న కేంద్రాలను ప్రభుత్వ భవనాలు లేదా కమ్యూనిటీ హాళ్లకు మార్చాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి 1,200 మంది ఓటర్లను ప్రామాణికంగా తీసుకుని హేతుబద్ధీకరణ చేపట్టాలని, మార్పులు చేసే ముందు రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు.జిల్లా ఎన్నికల అధికారి మను చౌదరి మాట్లాడుతూ జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని వివరించారు. ఇప్పటివరకు సుమారు 85 శాతం డిజిటైజేషన్ పూర్తయిందని, మిగిలిన ప్రక్రియను మరో ఒకటి, రెండు రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. ఎస్ఐఆర్, మ్యాపింగ్ పురోగతిపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.సమీక్షలో అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, ఆర్డీఓ మాలతి, ఈఆర్ఓలు వెంకట్‌రెడ్డి, సంచిత్ గంగ్వార్, పింకెష్‌కుమార్, రాధికగుప్తా, మయాంక్‌సింగ్, ఏఈఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఈసీఐ సెక్రటరీ నవీన్‌కుమార్ మేడ్చల్ నియోజకవర్గంలోని తిమ్మాయిపల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దూల్లపల్లిలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. అక్కడ ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించి బీఎల్ఓల నుంచి వివరాలను తెలుసుకున్నారు.



# గోదావరి వరదలు పెరుగుతున్నందున పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల





భద్రాచలం జూలై 31 ప్రభాత సూర్యుడు సి డబ్ల్యూ సి సమాచారం ప్రకారము భద్రాచలం లోని గోదావరి నీటిమట్టం ఈరోజు రాత్రికి 48 అడుగులు దాటి రెండవ ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరుతున్నందున గోదావరి పరివాహక ప్రాంతంలోని గోదావరి ముంపునకు గురి అయ్యే గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ అన్నారు. శుక్రవారం నాడు భద్రాచలంలోని గోదావరి కరకట్ట ప్రాంతాలలో వరద ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా గోదావరి ముంపు ప్రాంతాలకు సంబంధించిన గ్రామాల వివరాలను సంబంధిత తాసిల్దార్ని అడిగి తెలుసుకున్న అనంతరం ముంపు ప్రాంతాల ప్రజలకు కొన్ని సూచనలు అందించారు.గోదావరి ముంపునకు గురి అయ్యే గ్రామాల ప్రజలు గోదావరి వరదల సమయంలో చేపలు పట్టడం స్నానాలు చేయడం ఈత కొట్టడం ఫోటోలు తీయడం లేదా ఇతర ఏ ప్రయోజనం కోసం అయినా నదీ తీరాలు రేవులు వాగులు, చెరువులు కుంటలు లోతట్టు ప్రాంతాల వద్దకు వెళ్లి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని అన్నారు. వరదల సమయంలో అనవసర ప్రయాణాలు మానుకోవాలని ప్రజలు వీలైనంత వరకు ఇళ్లల్లోనే ఉండాలని అత్యవసరం కాని ప్రయాణాలు చేయవద్దని అన్నారు. ముఖ్యంగా ముంపు ప్రాంతాల ప్రజలు స్థానిక అధికారులు తాసిల్దార్లు ఎంపీడీవోలు మరియు పంచాయతీ కార్యదర్శులు జారీ చేసే సూచనలను తప్పనిసరిగా పాటించి వారికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని అన్నారు. స్థానిక అధికారులు అసూరక్షితం అనే ప్రకటించిన లేదా బ్యారికెట్లు ఏర్పాటు చేసిన ప్రాంతం రహదారి వంతెన లేదా క్యాజువల్స్ ఉపయోగించడం గాని సందర్శించే సాహసాలు చేయకూడదని అన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితిలో లేదా వరద సంబంధిత సమాచారం కోసం వరద నియంత్రణ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08743-232444 ఫోన్ ద్వారా తెలియచేయాలని ఆయన అన్నారు

# మాదకద్రవ్య రహిత భారత్ కోసం యువత సంకల్పం

### ఆగస్టు 2న 'నషా ముక్త యువ ఫర్ వికసిత్ భారత్--సంకల్ప్ అభియాన్'

### దేశవ్యాప్తంగా 10 వేలకుపైగా కేంద్రాల్లో యువతతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ సంభాషణ

హైదరాబాద్, జూలై 31 ప్రభాత సూర్యుడు2047 నాటికి మాదకద్రవ్య రహిత భారతదేశాన్ని నిర్మించాలనే లక్ష్యంతో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మై భారత్ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 2న 'నషా ముక్త యువ ఫర్ వికసిత్ భారత్--సంకల్ప్ అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించనుంది.హైదరాబాద్‌లోని శ్రీనిధి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, రంగారెడ్డిలోని సిఎంఆర్ సాంకేతిక ప్రాంగణం, సిద్ధిపేటలోని కావేరి విశ్వవిద్యాలయం, వరంగల్‌లోని వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో ప్రధాన కార్యక్రమాలు జరగనున్నాయి. మరో ఐదు జిల్లాల్లో జిల్లా స్థాయి కార్యక్రమాలను నిర్వహించనున్నారు.దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 10 వేలకుపైగా కేంద్రాల్లో కోటి మందికిపైగా యువతతో అంతర్జాలం ద్వారా సంభాషించి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా సామూహిక ప్రతిజ్ఞ చేయించనున్నారు.తెలంగాణలో యువతతో సామూహిక ప్రతిజ్ఞ, అవగాహన ర్యాలీలు, యువజన సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై యువతకు అవగాహన కల్పించి, మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో వారిని భాగస్వాములను చేయడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతానికి జిల్లా యంత్రాంగం, విద్యాసంస్థలు, ప్రభుత్వ శాఖలు, జాతీయ సేవా పథకం, జాతీయ విద్యార్థి దళం, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలతో మై భారత్ తెలంగాణ సమన్వయం చేస్తోంది.మై భారత్ తెలంగాణ రాష్ట్ర సంచాలకులు చి. అన్వేష్ మాట్లాడుతూ.. మాదకద్రవ్య రహిత భారతదేశ నిర్మాణం కోసం యువతను భాగస్వాములను చేసే జాతీయ ఉద్యమమే 'నషా ముక్త యువ' కార్యక్రమమని అన్నారు. ఆగస్టు 2న జరిగే కార్యక్రమంలో యువత పెద్దఎత్తున పాల్గొని మాదకద్రవ్యాలకు దూరంగా ఉండే ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. యువశక్తి, సమిష్టి కృషితో వికసిత్ భారత్--2047 లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.



# విద్యార్థులకు బ్లడ్ గ్రూపింగ్ పై అవగాహన



అన్నారం జులై 31 ప్రభాత సూర్యుడు గుమ్మడిదళ మున్సిపాలిటీ అన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రక్త నమూనాల సేకరణ బ్లడ్ గ్రూపింగ్ విధానంపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహిం చారు. ల్యాబ్ టెక్నీషియన్ మీనా కుమారి వివరాలు అందించారు కార్యక్రమంలో హెచ్ ఈ ఓ శ్రీనివాస్, ఇన్చార్జ్ హెచ్ఎం శ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# పూర్తిగా ధ్వంసమైన ప్రకృతి వనం ప్రధాన రహదారి

### నిమ్మకు నీరంటని విధంగా వ్యవహరిస్తున్న మున్సిపల్ పాలకవర్గం.



గుమ్మడిదల జులై 31 ప్రభాత సూర్యుడుపటాన్ చెరువు నియోజకవర్గం గుమ్మడిదల మున్సిపాలిటీ అన్నారం వార్డ్ పరిధిలో గల ప్రకృతి వనం కాలనికి వెళ్ళు ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసమై పెద్ద,పెద్ద గుంతల మయంగా మారి బురదజేరి ఏ గుంత ఇక్కడ ఉన్నదో తెలువక ద్విచక్ర వాహనదారులకు, దారి గుండా వెళ్లే మహిళలు తీవ్ర ఇక్కట్లకు గురి అవుతున్నారు. కొన్ని నెల క్రితం రోడ్డు ప్రారంభోత్సవానికి స్థానిక శాసనసభ్యులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన నిమ్మకు నీరంటని విధంగా వ్యవహరిస్తూ,దున్నపోతు మీద వాన పడ్డట్టుగా మున్సిపల్ కౌన్సిలర్లు వ్యవహరిస్తున్నారు అని కాలినివాసులు ఆరోపిస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు, మున్సిపల్ కమిషనర్ స్పందించి గుత్తేదారుతో చర్చించి ఆ యొక్క రహదారి పనులు పునరుద్దించాలని కోరారు

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్



సంగారెడ్డి జూలై 31 ప్రభాత సూర్యుడుజిల్లాలో భారీ వర్షాలు నేపథ్యంలో అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ శుక్రవారం ఆదేశించారు. కలెక్టరేట్ లో అధికారులతో సమావేశం నిర్వహించిన ఆయన వాగులు,వంకలు,చెరువుల వద్ద భారీ భద్రత చర్యలు చేపట్టాలని సూచించారు. మున్సిపల్,పోలీస్, ఎంపీడీవో అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

# జూనియర్ కళాశాల సౌకర్యాలు మెరుగు పరచాలి

### ప్రహరీ నిర్మాణానికి నిధులు కేటాయించాలి

### సీపీఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కళాశాల లో సర్వే



సింగరేణి జులై 31 ప్రభాత సూర్యుడుకారేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలపై శుక్రవారం సీపీఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. సర్వే లో వెలుగులోకి వచ్చిన సమస్యలపై కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. విజయకుమారితో చర్చించారు. ఈసందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, సీఐటీయూ మండల కన్వీనర్ కె. నరేంద్ర మాట్లాడుతూ కళాశాలలో 7 గ్రూపులు, 14 సెక్షన్లలో 380 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ తగినన్ని తరగతి గదులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రంథాలయం, ల్యాబ్ వంటి సౌకర్యాలు కూడా ఇరుకు గదుల్లో కొనసాగుతున్నాయని, కనీసం మరో ఆరు అదనపు తరగతి గదులు అవసరమని తెలిపారు. కళాశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతో విద్యార్థుల భద్రత లేకుండా పోయిందన్నారు. ఆటస్థలం ఉన్నప్పటికీ అది గొర్రెలు, బర్రెల మేత స్థలంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. కళాశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు ప్రహరీ గోడ నిర్మాణం వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం ప్రభుత్వ హాస్టల్ లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కిరాయి భవనంలో నడుస్తున్న హాస్టల్‌లో సరైన సౌకర్యాలు లేవని, ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉన్నప్పటికీ శాశ్వత హాస్టల్ భవనం నిర్మించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. కళాశాలలో ఆఫీస్ సబ్ ఆర్డినేట్, ఫిజికల్ డైరెక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని వెంటనే భర్తీ చేయాలని,నిర్వహణ కోసం బిల్లులు సమర్పించినప్పటికీ మెయింటెనెన్స్ నిధులు విడుదల కాకా సౌకర్యాల కల్పనలో జాప్యం జరుగుతుందన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం నెలలు గడుస్తున్నవిద్యార్థులకు యూనిఫాం ఇవ్వలేదని అన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) బృందం కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమారి, అధ్యాపకులు, విద్యార్థులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా విద్య సంస్థల సర్వేలో గుర్తించిన సమస్యలను జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం స్పందించకుంటే విద్యార్థులు, తల్లిదండ్రు లను ఐక్యం చేసి ఆందోళన చేపడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాసంఘాల నాయకులు యనమనగండ్ల రవి, అజ్మీర శోభన్ బాబు, వల్లబోయిన కొండలరావు, ముక్క సీతారాములు, ధారావత్ వినోద్, షేక్ సైదులు, వెంకటేశ్వర్లు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# పటాన్ చెరువులో వృద్ధ మహిళ అదృశ్యం



పటాన్ చేరువు జులై 31 ప్రభాత సూర్యుడుకేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పటాన్చెరు పోలీసులు పటాన్చెరు పట్టణానికి చెందిన పెద్ద బోయిన శివమ్మ (82) అనే వృద్ధ మహిళ తేదీ: 28–ఉదయం 8:00 గంటలకు ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. ఈ విషయమై ఆమె కుమారుడు పెద్ద బోయిన రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పటాన్చెరు పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పటాన్చెరు పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎం. రవీందర్ తెలిపారు. ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, పై వృద్ధ మహిళ ఆచూకీ ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పటాన్చెరు పోలీసులను సంప్రదించి సమాచారం అందించాలని ఆయన కోరారు.

# ఆగస్టు 2న "నషా ముక్త యువ ఫర్ వికసిత్ భారత్ - సంకల్ప్ అభియాన్" నిర్వహించనున్న మై భారత్ తెలంగాణ

### దేశవ్యాప్తంగా 10,000కు పైగా కేంద్రాల్లో యువతతో ప్రధానమంత్రి వర్చువల్ సంభాషణ




రంగారెడ్డి జూలై 31 ప్రభాత సూర్యుడుభారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు & క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని వీ దీప్తుతీఫ్ తెలంగాణ, 2047 నాటికి మాదకద్రవ్య రహిత భారతదేశం లక్ష్యంగా 2026 ఆగస్టు 2న రాష్ట్రవ్యాప్తంగా "నషా ముక్త యువ ఫర్ వికసిత్ భారత్ -- సంకల్ప్ అభియాన్" కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ రాష్ట్రస్థాయి కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్‌లోని శ్రీనిధి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, రంగారెడ్డి జిల్లాలోని సిఎంఆర్ టెక్నికల్ క్యాంపస్, సిద్ధిపేటలోని కావేరి విశ్వవిద్యాలయం, వరంగల్‌లోని వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలలో ప్రధాన కార్యక్రమాలు నిర్వహించబడతాయి. అదనంగా మరో ఐదు జిల్లాల్లో జిల్లా స్థాయి కార్యక్రమాలు నిర్వహించి, యువత, విద్యాసంస్థలు, ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సేవకులు, సామాజిక సంస్థలు కలిసి "నషా ముక్త యువ ప్రతిజ్ఞ" చేయనున్నారు. ఈ కార్యక్రమం కేంద్ర యువజన వ్యవహారాలు & క్రీడల మంత్రిత్వ శాఖ చేపట్టిన దేశవ్యాప్త ఉద్యమంలో భాగంగా నిర్వహించబడుతోంది. ఈ సందర్భంగా గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు దేశవ్యాప్తంగా యువతతో వర్చువల్‌గా సంభాషించి, 10,000కు పైగా కేంద్రాల్లో ఒక కోటి మందికి పైగా యువతతో "నషా ముక్త యువ ప్రతిజ్ఞ" చేయించనున్నారు. తెలంగాణలో నిర్వహించే కార్యక్రమాల్లో సామూహిక ప్రతిజ్ఞ, అవగాహన ర్యాలీలు, యువజన సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించి మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై యువతలో అవగాహన కల్పించడంతో పాటు, వారిని మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములను చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా పరిపాలన, విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలు, చీూా, చీజజ, యువజన సంఘాలు, ప్రభుత్వ శాఖలు, ఆధ్యాత్మిక సంస్థలు మరియు స్వచ్ఛంద సంస్థలతో వీ దీప్తుతీఫ్ తెలంగాణ విస్తృత స్థాయిలో సమన్వయం చేపట్టింది. ఈ సందర్భంగా శ్రీ చి. అన్వేష్, స్టేట్ డైరెక్టర్, వీ దీప్తుతీఫ్ తెలంగాణ మాట్లాడుతూ, ""నషా ముక్త యువ ఫర్ వికసిత్ భారత్' కేవలం ఒక అవగాహన కార్యక్రమం మాత్రమే కాదు, మాదకద్రవ్య రహిత భారతదేశ నిర్మాణానికి యువతను భాగస్వామ్యం చేసే జాతీయ ఉద్యమం. ఆగస్టు 2న నిర్వహించే ఈ కార్యక్రమంలో తెలంగాణలోని ప్రతి యువకుడు, విద్యాసంస్థ, ప్రభుత్వ శాఖ, సామాజిక సంస్థ చురుకుగా పాల్గొని మాదకద్రవ్యాలకు దూరంగా ఉండే ప్రతిజ్ఞ చేయాలని కోరుతున్నాం. సమిష్టి కృషి, యువశక్తి భాగస్వామ్యంతో వికసిత్ భారత్--2047 లక్ష్య సాధనకు మనమందరం కలిసి ముందుకు సాగుదాం." అని పేర్కొన్నారు.

# జిల్లాలో ప్రతి వారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించాలి

### ప్రజల సహకారంతో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి సీజనల్ వ్యాధులను నివారించాలి

### అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్



వనపర్తి జులై 31(ప్రభాత సూర్యుడు) :జిల్లాలో ప్రతి శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలని, ప్రజల సహకారంతో డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వ్యాధులను నివారించేందుకు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ కీమ్యా నాయక్ అన్నారు. శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్ పెబ్బేర్ మున్సిపాలిటీలోని 7వ వార్డుతో పాటు పెబ్బేర్ మండలంలోని బునియాదిపూర్ గ్రామాన్ని సందర్శించి పారిశుద్ధ్య కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వీధులు, డ్రైనేజీలు, నివాస ప్రాంతాలను పరిశీలిస్తూ వర్షాకాలంలో ప్రజలు తీసుకోవాల్సిన ఆరోగ్య, పారిశుద్ధ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఇళ్ల పరిసరాల్లో పాత్రలు, కూలర్లు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ఇతర వ్యర్థ వస్తువుల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. దోమల వ్యాప్తిని అరికట్టేందుకు బ్లీచింగ్ పౌడర్ చల్లడం, దోమల నివారణ మందులను పిచికారీ చేయడం, డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రపరచడం, పిచ్చి మొక్కలను తొలగించడం, ఎక్కడా మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, చెత్తను నిర్ణీత ప్రదేశాల్లో మాత్రమే వేయడం, పరిశుభ్రతను దైనందిన జీవన విధానంలో భాగంగా చేసుకోవడం ద్వారా డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులను సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు. గ్రామాలు, పట్టణాలను వ్యాధి రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. అనంతరం బునియాదిపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించి అక్కడి నిర్వహణ, పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పెబ్బేర్ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కమిషనర్, జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ), ఎంపీడీఓ, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శి, వార్డు కౌన్సిలర్లు, వైద్య శాఖ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పదవీ విరమణ చేసిన పోలీసు అధికారులకు ఘన వీడ్కోలు

### వారి సేవలను కొనియాడిన మల్కాజ్‌గిరి సీపీ బి. సుమతి



మల్కాజ్‌గిరి కమిషనరేట్ జూలై 31 ప్రభాత సూర్యుడు మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పదవీ విరమణ చేసిన ఏడుగురు పోలీసు అధికారులకు ఘనంగా వీడ్కోలు పలికారు. సీపీ బి. సుమతి, ఐపీఎస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన అధికారులను సన్మానించి, వారి సేవలను అభినందించారు. ఈ సందర్భంగా సీపీ బి. సుమతి మాట్లాడుతూ.. పోలీసు శాఖలో సుదీర్ఘకాలం అంకితభావంతో పనిచేసిన అధికారుల సేవలను కొనియాడారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పోలీసు శాఖ అభివృద్ధికి వారు చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. ప్రభుత్వం నుంచి వారికి అందాల్సిన అన్ని ప్రయోజనాలు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతూ, తమఅభిరుచులను కొనసాగించాలని, సమాజ సేవలో పాల్గొనాలని సీపీ సూచించారు. పోలీసు శాఖలో సుదీర్ఘకాలం సంపాదించిన అనుభవాన్ని సమాజానికి ఉపయోగపడేలా వినియోగించాలని కోరారు. పదవీ విరమణ అనేది సేవలకు ముగింపు కాదని, అనుభవాన్ని సమాజానికి అందించే మరో అవకాశమని పేర్కొన్నారు. పదవీ విరమణ పొందిన వారిలో ఉప్పల్ ట్రాఫిక్ ఎస్ఐ పి. ముత్తయ్య, ఎస్ఐ యం. శ్రీనివాస్, నేరేడ్‌మెట్ ఎస్ఐ డి. సుధాకర్, అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్లు టి.వి. చల్మయ్య, ఆర్. పాండురంగం, సయ్యద్ హస్మత్, అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ కే. గోపాల్ ఉన్నారు. కార్యక్రమంలో డీసీపీలు ఇందిర, నరసింహారెడ్డి, ఏసీపీ రవీంద్రరెడ్డి, సీఏఓలు శ్రీనివాస్, శ్రీనివాస్, పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సీహెచ్. భద్రారెడ్డి తదితరులు పాల్గొని పదవీ విరమణ చేసిన అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు.




# స్టూడెంట్స్ పోరాటం నుంచి సినిమాకి.. నీట్ లీక్ కథ సిల్వర్ స్క్రీన్‌పై!

దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన నీట్ యూజీ 2026 పేపర్ లీక్ వ్యవహారం, దానిపై విద్యార్థులు జరిపిన పోరాటం ఇప్పుడు వెండితెరపైకి రాబోతోంది. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో నెల రోజులకు పైగా జరిగిన ఆందోళనలు అంతర్జాతీయ స్థాయిలో మార్మోగాయి. విద్యార్థుల ఉపాధి, భవిష్యత్తు కోసం సాగిన ఈ చరిత్రాత్మక ఉద్యమం ఆధారంగా ఇప్పుడు బాలీవుడ్‌లో ఒక భారీ చిత్రాన్ని తెరకెక్కించేందుకు రూపకల్పన చేశారు. నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు దేశవ్యాప్తంగా ఉద్యమించారు. ప్రముఖ పర్యావరణవేత్త




సోనమ్ వాంగ్ చుక్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడం, వర్షాకాల సమావేశాల వేళ విద్యార్థులు చేపట్టిన 'చలో సంసద్' ఉద్రిక్తతలకు దారితీశాయి. ఇక విద్యార్థులపై జరిగిన లాఠీ ఛార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. ఎట్టకేలకు ప్రభుత్వం దిగివచ్చి విద్యాశాఖ మంత్రిని మార్చి ప్రహ్లాద్ జోషీని నియమించింది. బాలీవుడ్‌లో సినిమాగా రూపుదిద్దుకుంటున్న కథ: సోషల్ మీడియా, వీధుల్లో మార్మోగిన ఈ విద్యార్థి పోరాటాన్ని ఇప్పుడు వెండితెరపై ఆవిష్కరించబోతున్నారు. ఇక ఈ ప్రాజెక్ట్‌ను జైపూర్‌కు చెందిన ప్రొడ్యూసర్ గోవింద్ దేవ్ అధికారికంగా ప్రకటించారు. నీట్ లీకేజీ వెనుక ఉన్న కుట్రలు, విద్యార్థులు ఎదుర్కొన్న కష్టాలు, వారి సుదీర్ఘ పోరాటాన్ని ఈ సినిమాలో కళ్లకు కట్టినట్లు చూపించబోతున్నారు. కొత్తసినిమాలు 'ది యాక్సిడెంటల్ కాక్రోచ్ పార్టీ' టైటిల్ ఫిక్స్: ఈ సినిమా కోసం బాలీవుడ్‌లో ఒక ఆసక్తికరమైన టైటిల్‌ను రిజిస్టర్ చేశారు. 'ది యాక్సిడెంటల్ కాక్రోచ్ పార్టీ' అనే పేరును ఈ చిత్రానికి ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ఇక ఉద్యమంలో భాగంగా ఇప్పటివరకు బయటకు రాని అనేక ఆసక్తికరమైన, దిగ్భ్రాంతికరమైన నిజాలను ఈ సినిమాలో ప్రధానంగా చూపించనున్నారని చిత్రబృందం చెబుతోంది. భారీ బడ్జెట్‌తో 2027లో రిలీజ్: దాదాపు రూ. 20 కోట్ల బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మించనున్నట్లు సమాచారం. 2027లో ఈ సినిమాను థియేటర్లలోకి తీసుకురావడానికి నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు. ఇక త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌లో నటించబోయే ప్రధాన నటీనటులు, పనిచేసే సాంకేతిక నిపుణుల వివరాలను అధికారికంగా వెల్లడించనున్నారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన నీట్ పేపర్ లీక్ అంశం, వారి ఆందోళనల నేపథ్యంలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమాపై తీవ్ర ఆసక్తి నెలకొంది. ఇక విద్యార్థుల నిజాయితీతో కూడిన పోరాటాన్ని, వెలుగులోకి రాని సంఘటనలను 'ది యాక్సిడెంటల్ కాక్రోచ్ పార్టీ' ద్వారా ప్రేక్షకుల ముందుకు ఏ విధంగా తీసుకొస్తారో వేచి చూడాలి.

# సక్సెస్‌ఫుల్ సర్జరీ తర్వాత హైదరాబాద్‌లో చరణ్: ఇక RC17పైనే దృష్టంతా!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ చేతికి అయిన గాయానికి సంబంధించిన సర్జరీ విజయవంతంగా పూర్తి కావడంతో.. అతడు మళ్లీ హైదరాబాద్ చేరుకున్నారు.



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ చేతికి అయిన గాయానికి సంబంధించిన సర్జరీ విజయవంతంగా పూర్తి కావడంతో.. అతడు మళ్లీ హైదరాబాద్ చేరుకున్నారు. దీంతో అభిమానులు తీవ్ర ఉపశమనం పొందుతూ సోషల్ మీడియా వేదికగా చరణ్ దీనినుంచి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ పోస్టులు పెడుతున్నారు. శస్త్రచికిత్స విజయవంతంగా ముగియడంతో ఇప్పుడు రామ్ చరణ్ తక్షణ కర్తవ్యం ఏమిటనేది టాలీవుడ్ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. పూర్తి స్థాయిలో కోలుకున్న వెంటనే చెర్రీ తన తదుపరి భారీ ప్రాజెక్ట్‌లపై దృష్టి సారించనున్నారు.సినీ సమీక్షలు గాయం నుంచి కోలుకున్న తర్వాత రామ్ చరణ్ మెయిన్ ఫోకస్ విజనరీ డైరెక్టర్ సుకుమార్‌తో చేయబోయే మూవీపైనే ఉండనుంది.'రంగస్థలం' వంటి ఆల్-టైమ్ ఇండస్ట్రీ హిట్ తర్వాత వీరిద్దరి కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై (=జ17) అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇప్పటికే సుకుమార్ పూర్తి స్థాయి బౌండ్ స్క్రిప్ట్‌ను సిద్ధం చేసి చరణ్‌కి వినిపించారని.. త్వరలోనే ప్రాజెక్ట్‌కు సంబంధించిన తదుపరి కార్యాచరణను ఖరారు చేయనున్నారని సమాచారం. ఈ సంచలన కాంబినేషన్‌కి రాకింగ్ మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీ ప్రసాద్ (డిఎస్‌పి) సంగీతం అందించనుండటం ఈ ప్రాజెక్ట్‌కు మరింత ఊపునిస్తోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్ విడుదల సమయంపై కూడా ఇండస్ట్రీ వర్గాల్లో ఒక స్పష్టమైన ప్లాన్ నడుస్తోంది. 2027 చివరి నాటికి లేదా 2028 మార్చి నాటికి చ=జ17 చిత్రాన్ని థియేటర్లలోకి తీసుకురావాలని సుకుమార్ టీమ్ భావిస్తోందట. దానికి తగినట్లుగానే రామ్ చరణ్ డేట్స్ - షూటింగ్ షెడ్యూళ్లను మైక్రో లెవెల్‌లో డిజైన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. పాపులర్ ఫ్యాన్ పేజీలు, సినీ విశ్లేషకులు ఈ సినిమా అప్‌డేట్స్‌ను షేర్ చేస్తుండటంతో సోషల్ మీడియాలో నిరంతరం ఈ ప్రాజెక్ట్ ట్రెండింగ్‌లోనే ఉంటోంది. ప్రస్తుతం సోషల్ మీడియా కామెంట్ సెక్షన్లలో ఈ సినిమాకు సంబంధించిన చర్చలు హోరెత్తుతున్నాయి. -రంగస్థలం-లో చిట్టిబాబుగా రగ్గడ్ మాస్ లుక్‌లో కనిపించిన చరణ్‌ను ఈసారి సుకుమార్ మరింత స్టైలిష్‌గా చూపిస్తారా లేక మళ్లీ విభిన్నమైన మాస్ షేడ్స్‌లో ప్రెజెంట్ చేస్తారా? అనే దానిపై నెటిజన్లు ఆసక్తిగా మాట్లాడుకుంటున్నారు. మరోవైపు కథానాయికగా కియారా అద్వానీ లేదా శ్రద్ధా కపూర్ అయితే బాగుంటుందని అభిమానులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. అలాగే దేవిశ్రీ ప్రసాద్ ఇచ్చే ఊరమాస్ మ్యూజిక్ కోసం సంగీత ప్రియులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు.సాధారణంగానే ఇలాంటి భారీ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌లు ప్రకటించినప్పుడు సోషల్ మీడియాలో తీవ్రమైన ఫ్యాన్ వార్స్ - బాక్సాఫీస్ రికార్డుల పోలికలపై వాదనలు నడవడం సహజం. అయితే ఎలాంటి పోలికలు ఉన్నా ఓవరాల్‌గా మాత్రం చ=జ17పై ఉన్న క్రేజ్ - హైప్ ఏమాత్రం తగ్గడం లేదు. ప్రస్తుతం భారతీయ చలనచిత్ర పరిశ్రమలోనే అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న ల్యాండ్‌మార్క్ చిత్రాలలో ఒకటిగా దీనిపై చర్చ సాగుతోంది. రామ్ చరణ్ చేతి పెయిన్ తగ్గించుకుని- పూర్తి ఫిట్నెస్‌తో తిరిగొచ్చాక సెట్స్ పైకి వెళ్లేందుకు సిద్ధమవుతోంది.

# పాత్ర కోసం ఎంతకైనా: 'పెద్ది' కోసం చరణ్- మహావతార్ కోసం విక్కీ

భారతీయ చలనచిత్ర పరిశ్రమలో తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటులు ఎంతోమంది ఉన్నా.. ఎంచుకున్న పాత్ర కోసం నెలల తరబడి శ్రమిస్తూ తమ శరీరాకృతిని సైతం మార్చుకునే నటులు చాలా అరుదుగా ఉంటారు.భారతీయ చలనచిత్ర పరిశ్రమలో తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటులు ఎంతోమంది ఉన్నా.. ఎంచుకున్న పాత్ర కోసం నెలల తరబడి శ్రమిస్తూ తమ శరీరాకృతిని సైతం మార్చుకునే నటులు చాలా అరుదుగా ఉంటారు. టాలీవుడ్‌లో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్... బాలీవుడ్‌లో టాలెంటెడ్ హీరో విక్కీ కౌశల్ ఈ తరహా అంకితభావానికి నిదర్శనంగా నిలుస్తారు. ఇరు పరిశ్రమల్లో ఎంతో కష్టపడే స్వభావం ఉన్న ఈ ఇద్దరు హీరోలు.. నిజ జీవితంలో మంచి స్నేహితులు కూడా కావడం విశేషం. ఇటీవల ఈ ఇద్దరూ తాము నటించే పాన్-ఇండియా సినిమాల కోసం తీవ్రంగా శ్రమించడం చిత్రసీమలో హాట్ టాపిక్‌గా మారింది. రన్ రాజా రన్' బుజ్జిమా ఎమోషనల్ పోస్ట్ దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వచ్చిన -పెద్ది- చిత్రం కోసం రామ్ చరణ్ ఎంతగా కష్టపడ్డారో కళ్లారా చూసాం. చరణ్ అహోరాత్రులు శ్రమించి వెయిట్ గెయిన్ అయి సరికొత్త లుక్‌లోకి మారారు. పాత్రలో స్వాభావికత కోసం, గ్రామీణ స్పోర్ట్స్ డ్రామాకి తగ్గట్టుగా చరణ్ తన శరీరాకృతిని మలుచుకున్నారు. మరోవైపు బాలీవుడ్



హీరో విక్కీ కౌశల్ కూడా తన తదుపరి పౌరాణిక చిత్రం -మహావతార్- కోసం దాదాపు 25 కేజీలకు పైగా బరువు పెరగడానికి సిద్ధమవుతున్నారు. -పెద్ది- చిత్రం కోసం రామ్ చరణ్ పడిన కష్టాన్ని తలపించేలా ఇప్పుడు విక్కీ కౌశల్ కూడా అదే స్థాయిలో శ్రమిస్తుండటం గమనార్హం. -మహావతార్- సినిమాలో విక్కీ కౌశల్ అత్యంత పరాక్రమవంతుడైన విష్ణుమూర్తి అవతారం -పరశురాముడి- పాత్రలో కనిపించనున్నారు. పురాణాల్లో పరశురాముడిని విల్లు, గొడ్డలి (పరశువు) చేతబట్టిన శక్తిమంతుడిగా, అమరత్వంతో కూడిన మహోన్నత వ్యక్తిగా వర్ణించారు. ఆ దివ్యమైన, బలిష్టమైన రూపానికి న్యాయం చేసేందుకే విక్కీ ఈ భారీ మేకోవర్‌కు శ్రీకారం చుడుతున్నారు. గతంలో -ఛావా- సినిమాలోని ఛత్రపతి శంభాజీ మహారాజ్ పాత్ర కోసం తన బరువును 80 కేజీల నుండి 105 కేజీలకు పెంచిన విక్కీ.. ఈ సారి పరశురాముడి పాత్ర కోసం అంతకుమించి బలిష్టంగా మారేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. కొత్తసినిమాలు ఈ భారీ రూపాంతరం కోసం విక్కీ కౌశల్ మరోసారి తన పాత ఫిట్‌నెస్ కోచ్ తేజస్ లల్వానీతో జతకట్టారు. ఈ ఏడాది సెప్టెంబర్ నుంచే మొదలయ్యే ఈ శిక్షణలో భాగంగా స్క్వాట్స్, డెడ్‌లిఫ్ట్స్, బెంచ్ ప్రెస్ వంటి కాంపౌండ్ ఎక్సర్‌సైజులపై దృష్టి సారించనున్నారు.

# అప్పుడు హర్ట్ అయ్యానంటున్న రితిక నాయక్.. ఎందుకంటే..?

మాస్ హీరోగా పేరు తెచ్చుకున్న విశ్వక్ సేన్‌ను చాలా సాదాసీదా పెళ్లికొడుకుగా చూపించి, ప్రేక్షకులను మెప్పించిన సినిమా 'అశోక వనంలో అర్జున కళ్యాణం'. ఈ ఫీల్ గుడ్ లవ్ స్టోరీలో మెయిన్ హీరోయిన్‌గా రుక్సర్ ధిల్లాన్‌ను ప్రమోట్ చేస్తూ, మరో నటి రితిక నాయక్ పాత్రను చిత్ర యూనిట్ సీక్రెట్‌గా దాచి ఉంచింది. సినిమా థియేటర్లలోకి వచ్చాకే రితిక క్యారెక్టర్ అసలు కథను నడిపిస్తుందని తెలిసింది. ఈ ప్లాన్ సినిమాకి పెద్ద ప్లస్ అయి, రితిక నటించిన తొలి చిత్రంతోనే ఆమెకు విశేషమైన ప్రశంసలు తెచ్చిపెట్టింది.అయితే సినిమా విజయంలో కీలక పాత్ర పోషించిన ఈ ప్లాన్, పర్సనల్‌గా తనని ఎంతగానో బాధించిందని రితిక తాజాగా ఓ ఇంటర్వ్యూలో పంచుకుంది. మొదటి సినిమా ప్రమోషన్లలో టీమ్ అంతా సందడి చేస్తుంటే, తాను మాత్రం ఇంట్లో ఉండాల్సి రావడం తట్టుకోలేక తన స్నేహితురాలి దగ్గర తీవ్రంగా బాధపడినట్లు తెలిపింది. అయితే థియేటర్లలోకి వచ్చిన తర్వాత తన పాత్రపై వచ్చిన రెస్పాన్స్ చూశాక, ఆ సర్ ప్రైజ్ ఎలిమెంట్ కోసమే టీమ్ అలా చేసిందని, అదంతా తన మంచికే జరిగిందని అర్థమైందని ఆమె స్పష్టం చేసింది.



# ఈ ఒక్క విషయంలో మాత్రం 'ఆదిపురుష్' తర్వాతే 'రామాయణ'




బాలీవుడ్ సినిమా నుంచి ఇప్పుడు రాబోతున్న భారీ బడ్జెట్ హిస్టారికల్ చిత్రం రామాయణ కోసం అందరికీ తెలిసిందే. ఈ సినిమా కంటే ముందే బాలీవుడ్ సినిమా నుంచి వచ్చిన మరో రామాయణ చిత్రమే 'ఆదిపురుష్'. దర్శకుడు ఓం రౌత్, అలాగే రెబల్ స్టార్ ప్రభాస్ ల కలయికలో వచ్చిన ఈ చిత్రం అనుకున్న అంచనాలు రీచ్ కాలేక చతికిలపడ్డ సంగతి తెలిసిందే.కానీ ఈ చిత్రం తర్వాత అనౌన్స్ చేసిన రామాయణ వైపే అందరి కళ్ళు పడ్డాయి. ఈ సమయంలో అనేక పోలికలు కూడా రావడం సాధారణం. ఇలా ఫైనల్ గా ట్రైలర్ విడుదల అయ్యాక కూడా మళ్ళీ పోలికలు వినిపిస్తున్నాయి. అయితే ఆదిపురుష్ కంటే ఎన్ని అంశాల్లో రామాయణ గొప్పగా కనిపించినప్పటికీ ఒక్క విషయంలో మాత్రం ఆదిపురుష్ చేసిన మ్యాజిక్ ని రామాయణ మేకర్స్ చేయలేకపోయారు అనే కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# దుల్కర్ 'ఐమ్ గేమ్'.. ట్రైలర్ ఎలా ఉందంటే?

మాలీవుడ్ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ నటిస్తున్న పాన్ ఇండియా మూవీ ఐమ్ గేమ్ విడుదలకు ముందే భారీ అంచనాలు క్రియేట్ చేస్తోంది. మాలీవుడ్ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ నటిస్తున్న పాన్ ఇండియా మూవీ ఐమ్ గేమ్ విడుదలకు ముందే భారీ అంచనాలు క్రియేట్ చేస్తోంది. తాజాగా విడుదలైన ట్రైలర్ ఆ అంచనాలను మరింత పెంచేసింది. స్టైలిష్ విజువల్స్, హైవోల్టేజ్ యాక్షన్, థ్రిల్లింగ్ ఛేజ్ సీన్స్ తో రూపొందిన ఆ ట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఇది సాధారణ కమర్షియల్ యాక్షన్ సినిమా కాదని, స్టైల్ తో పాటు థ్రిల్ కు పెద్దపీట వేసిన యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కిందనే క్లియర్ గా తెలుస్తోంది.



కొత్తసినిమాలు ట్రైలర్ లో దుల్కర్ సల్మాన్ పూర్తిగా కొత్త అవతార్ లో కనిపించాడు. అల్ట్రా స్టైలిష్ లుక్, మాస్ స్క్రీన్ ప్రెజెన్స్, ఎనర్జిటిక్ బాడీ లాంగ్వేజ్ తో తన పాత్రను మరింత ప్రత్యేకంగా మలిచాడు. ఓ గ్యాంబ్లర్ రోల్ లో కనిపిస్తున్న దుల్కర్, యాక్షన్ తో పాటు ఇంటెన్స్ ఎమోషన్స్ ను కూడా ఈక్వల్ గా చూపించనున్నట్లు ట్రైలర్ ద్వారా అర్థమవుతోంది. ముఖ్యంగా చివర్లో వచ్చే ట్విస్టులు సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. ఆ ట్రైలర్ ను తెలుగు ప్రేక్షకుల కోసం జూనియర్ ఎన్టీఆర్ విడుదల చేయడం విశేషం. ట్రైలర్ లో కనిపించిన విజువల్ గ్రాండియర్, స్పీడ్ స్క్రీన్ ప్లే, యాక్షన్ సీన్స్ డిజైనింగ్ పై సినీ ప్రియులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రతి ఫ్రేమ్ ను హై క్వాలిటీతో రూపొందించిన తీరు మూవీ టీమ్ తీసుకున్న కేర్ ను రిఫ్లెక్ట్ చేస్తోంది. దర్శకుడు నహాస్ హిదాయత్ మరోసారి తన స్టైలిష్ మేకింగ్ ను చూపించనున్నట్లు ట్రైలర్ స్పష్టం చేస్తోంది. గతంలో యాక్షన్ చిత్రాలతో గుర్తింపు పొందిన ఆయన, ఈసారి మరింత భారీ స్థాయిలో యాక్షన్ థ్రిల్లర్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. సౌత్ ఇండియాలో 100కు పైగా లొకేషన్లలో చిత్రీకరణ జరపడం వల్ల సినిమాకు మరింత గ్రాండ్ లుక్ వచ్చింది. భారీ కాన్వాస్ పై రూపొందిన యాక్షన్ బ్లాక్ లు, ఛేజ్ సీక్వెన్స్ లు ఆ చిత్రానికి మెయిన్ అట్రాక్షన్ గా నిలిచే అవకాశముంది. టెక్నికల్ డిపార్ట్మెంట్ కూడా ట్రైలర్ కు పెద్ద బలంగా నిలిచింది. జేక్స్ బిజోయ్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ప్రతి సీన్ కు మరింత ఉత్కంఠను జోడించింది. జిమ్మి ఖలీద్ సినిమాటోగ్రఫీ మూవీకి ఇంటర్నేషనల్ రేంజ్ లో విజువల్ ఫినిషింగ్ ను తీసుకొచ్చింది. యాక్షన్ కొరియోగ్రఫీ కూడా హాలీవుడ్ స్టైల్ ను గుర్తు చేసేలా ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సినిమాలో కాయదు లోహర్ హీరోయిన్ గా నటిస్తుండగా,

ఆంటోని వర్గీస్, మైస్కిన్, కథిర్, సంయుక్త విశ్వనాథన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. వేఫేరర్ ఫిల్మ్స్ బ్యానర్ పై దుల్కర్ సల్మాన్, జోమ్ వర్గీస్ చిత్రాన్ని నిర్మించారు. అలా ఐమ్ గేమ్ ట్రైలర్ స్టైల్, యాక్షన్, థ్రిల్ అన్నీ ఈక్వల్ లో ఉండే పాన్ ఇండియా ఎంటర్టైనర్ కు నాంది పలికింది. ఆగస్టు 20న ఓనం సందర్భంగా తెలుగు, మలయాళం, తమిళం, హిందీ, కన్నడ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానున్న ఆ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రిజల్ట్ సాధిస్తుందో చూడాలి.

Published & Owned by CHERUKU UPENDAR on behalf of HAMSA PUBLICATIONS,Pulblished at H.No:7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR,ABDULLAPURMET MANDAL,Hayanthnagar,Rangareddy District/Hyderabad City,Telangana-Pin:501505. Printed by RATNA GRAPHICS at H.No.2-3-703/7,Tirumala Nagar Colony,Police Lane,Amberpet, Hyderabad-500 013 Telangana.Editor: CHERUKU UPENDAR E-mail:prabhathasuryudueditor@gmail.com PRGI Reg No:TGTEL/25/A0555